Regd. No. H. 18
ఏడిప్రతి 30 పైసలు
శుక్రవారం 20-7-73

కాసా +
చెంబామందు సేవించండి. ఆయాసము వెంటనే నివారణయగును. కఫ్ఫి పీగా తెగిపోయి పోయిగానుండును. 'ఇసినోఫీలియా' కు చాలా మంచిది. వ్యాధిని శాశ్వతముగా నివారించి శరీరమునకు బలముకలిగించు అత్యుత్తమ ఔషధము వె: 200 ml. రూ. 4-25
వి. యస్. శర్మా,
రాయాజీవీధి - నెల్లూరు.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 45 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 28

21.7.73 శనివారంనుండి
నెల్లూరు శ్రీ లీలామహల్ లో
ఉదయం ఆటతో ప్రారంభం
రోజూ 3 ఆటలు ఆదివారం 4 ఆటలు
CHITTY CHITTY BANG BANG
చిట్టి చిట్టి బ్యాంగ్ బ్యాంగ్
గొప్ప బాలవర చిత్రం - కలర్.

## పరిష్కారమార్గ పరిశీలనకు ఆంధ్ర కాంగ్రెస్ వేర్పాటువాదుల షరతులు

(మా హైదరాబాదువిలేఖరి)

కేంద్రనాయకుల ఆలోచనా ధోరణి, అంతర్యం ఎవరికీ అంతుపట్టడం లేదు అందుకే రాష్ట్రనాయకులు మన తనేవారందరూ ఎవరికివారే తమవంతు ఆట, పాట టీకట్లో ఉండ లాటగా సాగిస్తున్నారు.

బ్రహ్మానందరెడ్డిగారి యాత్ర ఫలప్రద మైనదని ఇక్కడి రాజకీయవర్గాల భావన. ఇదివరకంతా ఏవేవన్నిచెప్పినా, ఈనాడు కేంద్రనాయకులు రాష్ట్ర విభజనగూర్చి ఆలోచించడంలేదు అనేది అనేక విధాలుగా స్పష్టమవుతోంది. మరి 'కేంద్రత్వం' అని ఆంధ్ర కాంగ్రెసు వేర్పాటువాదులు మధన పడ్డారు. రాష్ట్ర విభజనకాక మరేదీ ఆంధ్ర ప్రజను సంతృప్తి పరచదని గొంతెత్తి అరచి, అరచి వాళ్ళ గొంతులు పోయాయి. అందుకనే నిర్బంధమయిన సమైక్యతయినా మాకు అంగీకారమేనన్న విషయంకూడా బయటకు చెప్పలేకుండా వున్నారు. అందుకనే పరిష్కారమార్గం కేంద్రం ప్రతిపాదిస్తే మా సర్వసభ్యసమావేశంలో చర్చించి అభిప్రాయాన్ని చెప్తామని అంటున్నారు.

అయితే ఆంధ్ర కాంగ్రెసు కార్యవర్గ సమితికి యీ జనరల్ కౌన్సిల్ ఎలాగ విస్తరించింది అంటే — విజయవాడ నుండి చిత్తూరు మీటింగువరకు జరిగిన తీరు చూస్తే, అందులో మాకు రాష్ట్రవిభజనే కావాలని అంటూ స్వచ్ఛందంగా చేసిన వారెందరు అనేది సమాధానంలేని ప్రశ్న. గత రెండుమూడు మాసాల్లోను ఎవరెవరు ఎందుకెందుకు యీ ఉద్యమంలో చేరింది బయట పడుతూనేవున్నదికదా! ఈ నాడు ఆ ఒత్తిళ్ళు లేనప్పుడు వీరిలోనే జనరల్ కౌన్సిలులో ఎంత గట్టిగా వుంటారు.

షేక్స్పియర్ ఒక నాటకంలో ప్రియుని కోల్పోతున్న తన కుమార్తెనుగూర్చి ఆమె తండ్రిచేత అనిపించిన మాటలు యీ నాటి పరిస్థితికి చక్కగా అన్వయిస్తాయి. "ఈమె తండ్రినేమోసంచేసింది, నువ్వొక లెక్కగాదు" అనిపిస్తాడు. మాతృసంస్థ అయిన కాంగ్రెసుకే విధేయతలేని శాసన సభ్యులు యీ జనరల్ కౌన్సిల్కు ఎలాగ విధేయులు కాగలరు? జై ఆంధ్ర అంటూ యీ నాయకులతో కూడా వంగనామాలు పెట్టి, వారందరిని దేశద్రోహులుగాచిత్రించ డానికి ఎవరైనా ఒత్తిడిచేస్తే, దానికిలొంగరని ఏమైనా నమ్మకముందా? ఒత్తిడి కూడా అక్కరలేదు; ప్రలోభ పెడితేనా చాలు. ప్రలోభపరచడానికి చాలా మార్గాలున్నాయని అందరికీ తెలుసు

ఆంధ్ర వేర్పాటు కాంగ్రెసునాయకులకు యీ విషయం తెలియనిదికాదు. అయినా బింకం చూపకపోతే చులకన అవుతామని వారు భావిస్తున్నారు. బ్రహ్మానందరెడ్డి కూడా వారిని అమాంతం మారమని చెప్పడంలేదు. దూరదృష్టిగల రాజకీయ నాయకుడుకదా! తనసంగతి, తనవాళ్ళ శ్రేయోలాభాలను పరిరక్షించవలసిన బాధ్యతకూడా ఆయనమీద వున్నదికదా! పదవులు అంటే విడిచిపెట్టలేనంత హెచ్చయినాక తనతో, తన నాయకత్వాన వున్న వాళ్ళు చెడిపోకుండా వదలి పెట్టకుండా కాకుండా చూడాలికదా! దాదాపు ఆయనవర్గీయులంతా వేర్పాటువాదం సుడిగుండంలో మునిగినవాళ్ళేకదా! తీరా ప్రజాప్రభుత్వం ఏర్పడితే వాళ్ళవంతు వాళ్ళకు రావాలికదా! కనుక రాబోయే నాయకుడి నిర్ణయంలోకూడా వీరు భాగస్వాములయితేకదా వారి వాటా వారికి దక్కేది?


అందుకనే బ్రహ్మానందరెడ్డి ఆలోచన తనవారిని అందరినీ — ఇరుప్రాంతాల వారిని — దూరంగా వుంచితే పరిష్కార మార్గంపట్ల, దానికి వేర్పాటువాదులను సుముఖులను చేయడానికి నాయకత్వం సమస్య ఎరగా పెట్టాలని ఆయన ఎత్తుగడ. ఎందుకంటే మొత్తం యీ వర్గం పి. వి. కి వ్యతిరేకం! అంటే వేర్పాటువాదులను ఒప్పించుకొని రావడానికి పి. వి. బలి పశువు కావాలన్నమాట.

ఇదివరకల్లా తిరుపతిలో, ఒప్పిళ్ళలో రాజకీయ మంతనాల సాగితే యీసారి రంగస్థలం శ్రీశైలానికి మారింది. బ్రహ్మానందరెడ్డికి హరిహరులు అంటే సమానమైన భక్తే అయినా కాస్త శ్రీశైలం మల్లన్న అంటే మొగ్గవుంది. ఆయన అందరు స్వాములకు, అన్ని విగ్రహాలకు దండాలు పెట్టడం అలవాటయినా ఆంధ్ర పతికాదిపతులనుండి శ్రీశైలంశక్తి శ్రద్ధలు లభించాయి. ఏదయితేనేం—ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న బి. వి. సుబ్బారెడ్డిగారితో సహా ఆంధ్ర వేర్పాటు కాంగ్రెసువాదులను శ్రీశైలానికి రప్పించగలిగారు బ్రహ్మానందరెడ్డి; సుదీర్ఘమయిన చర్చలు జరిపారు. అందులో చర్చలు చేసేవారెవరో తెలుసు. 'సమస్యపై ముందుగానే ఒక నిర్ణయం గైకొనడం నాకు సమ్మతంకాదు' అని ఆయన అన్నారు.

ఒకటిమాత్రం నిశ్చయంగా కనపడుతుంది. అందరి దృక్పథాలను పరిశీలించి యిరుప్రాంతాలవారికీ ఆమోదయోగ్యం కాగల మార్గాన్ని వేర్పాటు వాదులకు యీ నెలాఖరుకు కేంద్ర నాయకులు సూచన చేయగల అవకాశాలు కనపడుతున్నాయి. కళ్ళు మూసుకొని ఆ పరిష్కారాన్ని త్రోసి వేయకుండా, ఆలోచించడానికి ఆంధ్ర కాంగ్రెసు వేర్పాటు వాదులను మానసికంగా తయారు చేయడమే బ్రహ్మానంద రెడ్డి యీనాడు పొందిన విజయం.

ఆ విధంగానే తెలంగాణాలో ఆయన అనుచరవర్గంగా వున్నవారికికూడా ప్రత్యేక తెలంగాణా కాంగ్రెసు ఫోరంనుంచి బయట పడవద్దని ఆయన సలహా. సమయం వచ్చినప్పుడు అందరిని పరిష్కారానికి సుముఖులను చేయగలిగిన శక్తిమంతుడు

—కొరవ 7 వ పేజీలో



నెల్లూరు టౌన్‌హాలులో స్వర్గీయ శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి రూపపటాన్ని ఆవిష్కరిస్తున్న శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగార్. ఆర్. యల్. రెడ్డి, బెజవాడ గోపాలరెడ్డిగారలనుకూడా చిత్రంలో చూడవచ్చు.

(ఆవిష్కరణ వార్తలు 5వ పేజీలో)

రైతుసోదరులకు విజ్ఞప్తి

మావద్ద మద్రాసు ఫర్టిలైజర్సువారి ఎ. పి. కె. కాంప్లెక్సు 17-17-17; 14-28-14; యూరియా (46%) షావాలెస్‌వారి సూపర్ ఫాస్పేటు, స్టెరమాప్, మ్యూరేట్ ఆఫ్ పొటాష్ మొదలగు రసాయినిక ఎరువులు టాటా ఫైసన్, షావాలెస్‌వారి పైర్ల తెగుళ్లమందులు సరసమైన ధరలకు విక్రయించబడును.

గౌతమ్ ఫెర్టిలైజర్స్,
8/99 పప్పులవీధి - నెల్లూరు.
Phone: 1197.
మేనేజింగ్ పార్టనరు:
కొండా సుబ్బారెడ్డి.

శ్రీ రామకృష్ణా యాత్ర స్పెషల్ సర్వీస్
7/21 గోపురంవీధి, రంగనాయకులపేట, నెల్లూరు.
ఫోను నెం. 922

(మా రెండవ సిలోను యాత్ర) రామేశ్వరములోటి సంపూర్ణ సిలోను యాత్ర

మంచివసతులతో మన భోజనముతో 10 రోజులు సిలోను లోని దృశ్యములనుచూచు బస్సుదార్జీలతోసహా 1-కి రూ. 575-00 లు మాత్రం.

1973 సెప్టెంబరునెలలో శుభముహూర్తమున బయలుదేరును.

మా సంపూర్ణ ఉత్తర భారతయాత్ర 35 రోజులు ఫస్టుక్లాసులో ప్రయాణం. నేపాలు, బదరీ, కాశ్మీరులతో, కలకత్తా, గయ, కాశి, అలహాబాద్, హరిద్వార్, ఢిల్లీ, ఆగ్రా, బొంబే మొదలగు పట్టణములతోసహా. 1973 సెప్టెంబరునెలలో శుభముహూర్తమున బయలుదేరును. పూర్తి వివరములకు పైఅడ్రసువారితో సంప్రతించవలెను.

